ఐటెం-5

27–05–2020,

అమరావతి.

మన పాలన మీ సూచన మూడో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యారంగంపై నిపుణులు, విద్యార్ధులు, తల్లిదండ్రులతో క్యాంపుకార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ ముఖాముఖి.

రమ్య, పదోతరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కానూరు, కృష్ణా జిల్లా

మీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నందుకు గర్వపడుతున్నాం

నా లాంటి పేదవారికి అమ్మఒడి పథకం వరం

సీఐడీ ఆఫీసర్ కావాలన్నది నా కల.. దాన్ని చేరుకోలేనేమోనని భయపడేదాన్ని

మామయ్యలా మీకు అండగా ఉంటానన్న మీ  మాటలు నాకు ధైర్యాన్నిచ్చాయి.

మీరిచ్చిన అమ్మఒడి పథకం వచ్చింది

నేను లేకపోయినా నీకు మామయ్య ఉన్నాడని మా అమ్మ నాకు చెపుతుంది

సీఎం శ్రీ వైయస్.జగన్ వద్ద కన్నీటి పర్యంతమైన రమ్య

రమ్య తల్లి అనారోగ్య సమస్య పై వివరాలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం.

ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ ప్రవేశపెట్టిన  అమ్మఒడి పథకంలో నాకు డబ్బులు వచ్చాయి.

నా లాంటి పేదవారికి ఈ పథకం చాలా బాగా ఉపయోగపడుతుంది.

నాకు సీఐడీ ఆఫీసర్ కావాలని లక్ష్యం, మా నాన్నగారు లేరు.

మా అమ్మ కూలిపనిచేసుకుని నన్ను చదివించేది.

మా అమ్మ ప్రస్తుతం ఆరోగ్య సమస్యతో బాధపడుతుంది, ఇలాంటి క్రిటికల్ సిట్యువేషన్‌లో కూడా నేను మా అమ్మను మీరిచ్చే పింఛన్‌తో చూసుకుంటున్నాను. నేను లేకపోయినా నీకు మామయ్య ఉన్నాడని మా అమ్మ నాకు చెపుతుంది.

ఈ పరిస్ధితుల్లో  లక్ష్యాన్ని ఎక్కడ చేరుకోలేనేమోనని నాకు భయం, కానీ మీరు ఒక మామయ్యలా వచ్చి మీకు నేను అండగా ఉన్నాను అన్నప్పుడు నా లక్ష్యాన్ని నేను చేరుకోగలననే ధైర్యం వచ్చింది.

అమ్మ ప్రేమ ముద్ద– మా జగనన్న గోరుముద్ద.

ఇలాంటి ఫుడ్ పక్కవాళ్లు తింటుంటే మేం చూశాం, పెళ్లిళ్లలో చూశాం, కానీ మేం ఇప్పుడు తింటున్నాం,

వియ్ ఆర్ లక్కీ సార్, ఐ యామ్ ప్రౌడ్ టు బి లివింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అండర్ యువర్ రూల్ సార్.

కంటివెలుగు ద్వారా మా స్కూల్స్‌లో కంటి పరీక్షలు చేయించుకున్నాం.

నాడు నేడు ద్వారా నాడు పాఠశాల వేదనను చూశాం, నేడు జగనన్న పాలనలో హరివిల్లును చూస్తున్నాం.

బాత్రూంలు ఉండేవి కావు. ఇప్పుడు పరిస్ధితి మారింది అని రమ్య తన ప్రసంగం ముగించింది.

అనంతరం జోక్యం చేసుకున్న సీఎం శ్రీ వైయస్.జగన్ రమ్య తల్లి ఆనారోగ్య సమస్యకు సంబంధించిన వివరాలు నోట్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.